ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.8
1
గురువారం 2 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	584.60 (296.2810)	4,13,908	4,13,908
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.40 (4.04)	4,391.73	4,362.79
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.749 (37.9987)	6,52,529	6,08,816

చికెన్ ధరలు | లైవ్ : రూ.135 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240









నల్లగొండ పట్టణంలో ఓ మద్యం దుకాణం ఎదుట కిక్కిరిసిన ప్రజలు

ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సందర్భంగా ప్రజలందరికీ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదలచేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారని అన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభ సూచకంగా భావించే పాలపిట్టలను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో దసరా పండుగను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

నేడు దసరా

- వేడుకలకు ముస్తాబైన జిల్లా
- అర్ధరాత్రి వరకు మాంసం, చికెన్ విక్రయాలు
- భారీగా మద్యం కొనుగోలు

నల్లగొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే దసరా ఉత్సవాలకు జిల్లా ముస్తాబైంది. గురువారం పల్లె, పట్టణం తేడా లేకుండా విజయదశమి వేడుకలు నిర్వహించనున్నారు. రాంలీలా ఉత్సవాలకు ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. చివరి రోజు కొనుగోళ్లతో దుకాణాలు, మార్కెట్లు, రహదారులు కిక్కిరిశాయి. పట్టణాల నుంచి బయల్దేరిన ప్రజలతో బస్టాండ్లు కిటకిటలాడాయి. సకాలంలో బస్సులు లేక ప్రయాణికులు పడిగాపులు కాశారు. అయితే గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో ముందు రోజే మద్యం, మాంసం, కొనుగోళ్ల కోసం వినియోగదారులు దుకాణాల ఎదుట బారులు తీరారు. మటన్ కిలో ధర రూ.800 నుంచి రూ.900కు పెంచి దుకాణదారులు విక్రయించారు. మటన్, చికెన్, విక్రయాలు అర్ధరాత్రి వరకు సాగాయి. అలాగే గాంధీ జయంతి 2న మద్యం, మాంసం దుకాణాలను బంద్ చేయాలని అధికారులు నోటీసులు జారీచేశారు. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఆలయాల వద్ద ఏర్పాట్లు చేశారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని భక్తులు మహిషాసుర మర్దిని అలంకారంలో పూజించారు.








సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు
అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా అక్రమంగా డబ్బు, మద్యం, బహుమతులు వంటివి పంపిణీ కాకుండా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తీసుకెళ్తుంటే తక్షణమే వాటిని సీజ్ చేయాలని, సీజ్ చేసిన సామగ్రి మొత్తాన్ని వీడియోగ్రఫీ చేసి ప్రతిరోజు నివేదికలను పంపించాలన్నారు. పట్టుకున్న నగదు, మద్యం, తదితర సామగ్రిని సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలన్నారు. వైద్యం, వివాహం, ఇతర వేడుకల సందర్భంగా నగదు తీసుకెళ్లే వారి విషయంలో అన్ని విషయాలు ధ్రువపరుచుకున్న తరువాతే సీజ్ చేయాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ, ర్యాలీలు, వాహనాల అనుమతులు తప్పనిసరిగా చూడాలన్నారు. పోలింగ్ ముగిసే రెండు రోజుల ముందు మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. పోలింగ్‌స్టేషన్ల మార్కింగ్, మౌలిక సదుపాయాలు, పోలింగ్ రోజు, ముందు రోజు చేయాల్సిన పనులపై ఎంపీడీవోలకు అవగాహన ఉండాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో వెంకయ్య, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు పాల్గొన్నారు.





జయజయహే మహిషాసురమర్దిని


నల్లగొండ జిల్లా దర్వేశిపురంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి అలంకరణ


నల్లగొండ జిల్లా కేంద్రంలోని పీటీకాలనిలో యాగం నిర్వహిస్తున్న భక్తులు


నల్లగొండ జిల్లా కేంద్రంలోని శివరాంనగర్‌లో...


నేరేడుచర్లలో విజయదురా దేవాలయంలో మహిషాసుర మర్దినిగా అమ్మవారు


హుజూర్‌నగర్‌లో టీచర్స్ కాలనీలో మహిషాసుమర్దినిగా అమ్మవారు

రూ.500కు లక్కీడ్రాలో రూ.15లక్షల ఇల్లు

● ఇంటి విక్రయానికి యజమాని వినూత్న ఆలోచన


చౌటుప్పల్‌లో విక్రయానికి పెట్టిన ఇంటి ముందు యజమాని రామబ్రహ్మం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ

చౌటుప్పల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని తన ఇంటిని విక్రయించేందుకు యజమాని వినూత్నంగా ఆలోచన చేశాడు. 'రూ.500 చెల్లించి కూపన్ పొందండి.. రూ.15లక్షల ఇంటిని గెల్చుకోండి' అంటూ నాలుగు రోజులుగా స్థానికంగా ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించటంతో 1000మందికి పైగా కూపన్లు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన కార్పెంటర్ రామబ్రహ్మానికి యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని 14వ వార్డులో 66 గజాల విస్తీర్ణంలో రేకుల గదితో కూడిన చిన్న ఇల్లు ఉంది. అవసరం రీత్యా ఆ ఇంటిని రూ.15లక్షలకు విక్రయించాలని నిర్ణయించాడు. ఇందుకోసం ఏడాదిగా తెలిసినవారిని సంప్రదించాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించటంతో ఏడాదిగా ఇంటి కొనుగోలుకు ఎవరూ ముందుకు రాలేదు. తనకున్న ఆర్థిక అవసరాల రీత్యా ఇంటిని విక్రయించాలని నిర్ణయించుకున్న రామబ్రహ్మం వినూత్నంగా ఆలోచించాడు. ఇందుకోసం కూపన్ విధానాన్ని అమలు చేశాడు. రూ.500లకు ఒక కూపన్ చొప్పున ధర నిర్ణయించి రూ.15లక్షలు సమకూరేలా 3000 కూపన్లు ముద్రించాడు. 'రూ.500 చెల్లించి కూపన్ పొందండి.. రూ.15లక్షల ఇంటిని గెల్చుకోండి' అంటూ స్థానిక ఫ్లెక్సీలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాడు. రామబ్రహ్మం చేసిన ఈ వినూత్న ఆలోచన సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావటంతో ప్రజలు కూడా కూపన్లను పొందేందుకు ఆసక్తి చూపారు. ఇప్పటివరకు వెయ్యికి పైగా కూపన్లను విక్రయించానని, కూపన్‌ను డ్రా బాక్స్‌లో వేస్తూ వీడియోతీసి వాట్సప్ ద్వారా పంపుతున్నానని, డ్రా తీసే సమయంలో ఆ ఫొటోను తనకు చూపించాలన్నారు. ఎన్ని కూపన్లు విక్రయించినా, ముందుగా చెప్పిన ప్రకారమే నవంబరు 2వ తేదీన లక్కీ డ్రా తీస్తానని ఇంటి యజమాని రామబ్రహ్మం తెలిపారు.

గంజాయికి బానిసలైన ఇద్దరి అరెస్టు

నిందితుల్లో ఒకరు వైద్యుడు, మరొకరు ప్రైవేట్ ఉద్యోగి

మిర్యాలగూడ అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : గంజాయిని తాగుతున్న ఇద్దరిని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. టూటౌన్‌పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ సోమనర్సయ్య కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా అగ్రహారానికి చెందిన దివాకరుని శ్రీనివాసపవన్‌కుమార్, కనకాదండి హరిదత్త భరద్వాజ్‌లు గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాడుపడ్డారు. తమకు పరిచయమైన అంతర్రాష్ట్ర గంజాయిముఠా నుంచి గంజాయి కొనుగోలు చేసి గుట్టుగా వాడుతున్నారు. ఏలూరు పట్టణ పరిసరాల్లో సంచరించే ముఠా నుంచి కిలో గంజాయి రూ.4వేలకు కొనుగోలు చేసి తమ అవసరం కొద్దీ ఉపయోగిస్తున్నారని సీఐ తెలిపారు. నిందుతుల్లో దివాకరుని శ్రీనివాసపవన్‌కుమార్ ఉక్రెయిన్ దేశంలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. వైద్యవిద్యను అభ్యసించే క్రమంలో సిగరేట్స్, మద్యానికి అలవాటుపడ్డారు. విద్యాభ్యాసం పూర్తిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిన తరువాత పలు ప్రాంతాల్లో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యుడిగా విధులు నిర్వహించాడు. ప్రస్తుతం శ్రీనివాసపవన్‌కుమార్ మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్‌కాలనీలో ఆన్‌కాల్‌మీద పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్నాడు. ఇటీవల శ్రీనివాసపవన్‌కుమార్ సొంత ఊరైన ఏలూరుకు వెళ్లి అక్కడ నుంచి 250 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి మిర్యాలగూడకు తీసుకువచ్చాడు. అందులో కొంత గంజాయిని తాగి మిగతాది తన స్నేహితుడైన హరిదత్త భరద్వాజ్‌తో కలిసి నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్‌రోడ్డు సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో తాగేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు ద్విచక్రవాహన డిక్కీని పరిశీలించగా అందులో సుమారు 110 గ్రాముల గంజాయి ప్యాకెట్ పోలీసులకు లభ్యమైంది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా ఏలూరు నుంచి తెచ్చి వినియోగించడంతో పాటు తమకు తెలిసిన వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు నేరం అంగీకరించారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తుల వివరాలను తెలుసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి సప్లయ్ చేస్తున్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. కాగా, టూటౌన్ పోలీసులకు పట్టుబడ్డ ఇద్దరు నిందితుల నుంచి ఒక స్కూటీ, రెండు సెల్‌ఫోన్లు, 110గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. గంజాయి కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందిని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అభినందించారు. సమావేశంలో ఎస్‌ఐ రాంబాబు, ఏఎస్‌ఐ చంద్రయ్య, పీసీలు అక్బర్‌పాషా, రామకృష్ణ, లక్ష్మయ్య, రాజశేఖర్ ఉన్నారు.

సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


గవర్నర్‌ను కలిసిన పెండెం కృష్ణకుమార్

సూర్యాపేట(కలెక్టరేట్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ పెండెం కృష్ణకుమార్ హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో బుధవారం గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కృష్ణకుమార్ సమాజాభివృద్ధికి పాటుపడడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పేద విద్యార్థులకు సాయం చేయడం, ప్లాస్టిక్‌ను నివారించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా పెండెం క్రిష్ణకుమార్ కొంతకాలంగా తాను చేపట్టిన కార్యక్రమాలు, గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డులు సాధించడానికి చేసిన కార్యక్రమాలు, గురించి వివరించారు.

అమెరికాలోని డల్లాస్‌లో బతుకమ్మ వేడుక

సూర్యాపేట అర్బన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సదాచార్ ట్రస్టు ఆధ్వర్యంలో సూర్యాపేటకు చెందిన మహిళలు అమెరికాలోని డల్లాస్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లాకేంద్రానికి చెందిన ఈగ మృదుల మిత్రులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమైన బతుకమ్మ పండుగను దేశ విదేశాల్లో కూడా మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమన్నారు.


అమెరికాలోని డల్లాస్ లో బతుకమ్మ ఆటలు ఆడుతున్న సూర్యాపేటకు చెందిన మహిళలు

24 గంటల్లో వీడిన మిస్టరీ


చోరీ కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కొత్తపల్లి నర్సింహ

సూర్యాపేటక్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ కాలనీలో జరిగిన భారీ చోరీకి సంబంధించి ఫిర్యాదు అందిన 24గంటల్లో పోలీసులు ఛేదించారు. నిందితురాలి నుంచి రూ.55లక్షల విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ కొత్తపల్లి నర్సింహ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. కృష్ణానగర్ కాలనీకి చెందిన బొబ్బ సువర్ణలాదేవికి ముగ్గురు కుమారులు. వారంతా వ్యాపారాల రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. అయితే సువర్ణలాదేవి వృద్ధురాలు కావడంతో ఆమె ఇంట్లో పనులు చేసేందుకు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన కరీమా బేగంను ఏర్పాటుచేశారు. కరీమాబేగం నమ్మకంగా పనిచేస్తూ ఆమె బంగారు ఆభరణాలు,నగదు భద్రపరిచే బీరువా తాళాలు దాచే విషయాన్ని గమనించింది. అందులో భాగంగా ఇటీవల సువర్ణలాదేవి బీరువాలోని సుమారు 40తులాలబంగారు బిస్కెట్లు, మరికొన్ని బంగారుఆభరణాలు,కొంతమొత్తంలో నగదును చోరీచేసింది. కాగా దసరా పండుగ కోసం హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు వచ్చిన సువర్ణలాదేవి కుమారులు బీరువాలో భద్రపరిచిన బంగారు ఆభరణాల గురించి వారి తల్లిని అడిగారు. బీరువాలో ఉన్నాయని చెప్పగా వారు బీరువాను తెరిచి చూడగా అందులో ఆభరణాలు, నగదు లేవు. దీంతో ఇంట్లో చోరీ జరిగిందని గ్రహించి వెంటనే ఈ నెల 29న సూర్యాపేట పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆ మేరకు కేసును పట్టణ, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేశారు. అయితే ఇంట్లో పనిచేస్తున్న కరీనాబేగం ప్రవర్తనపై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. విచారణలో చోరీ చేసింది తానేనని అంగీకరించింది. దీంతో చోరీకి గురైన 40 తులాల బంగారు బిస్కెట్లు, మరికొన్ని తులాల బంగారు ఆభరణాలు, రూ.1.75లక్షల నగదుతో కలిసి మొత్తం రూ.55లక్షల విలువ చేసే వాటిని స్వాధీనం చేసుకున్నారు.

చోరీకి పాల్పడిన కరీనాబేగంను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఒక్క రోజులోనే భారీ చోరీ కేసును ఛేదించిన పట్టణ, సీసీఎస్ పోలీసులను ఎస్పీ అభినందించారు. సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్‌బీఐ రామారావు, పట్టణ ఎస్‌ఐలు శివతేజ, సురేష్ సిబ్బంది ఉన్నారు.

అధిక కమీషన్ పేర మోసం చేసిన ముఠా అరెస్ట్


దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ మౌనిక

దేవరకొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్‌లో తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఇస్తే అధిక శాతం కమీషన్ ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న ముఠాను దేవరకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా దేవరకొండలో ఏఎస్పీ మౌనిక విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డిండి మండలం హజ్యాతండాకు చెందిన అంగోతు వెంకటేష్‌కు దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన రమావత్ శ్రీరాములుతో పరిచయం ఏర్పడింది. అంగోతు వెంకటేష్ తన బంగారాన్ని డిండి మండలకేంద్రంలోని ముత్తుట్ మినీఫైనాన్షియర్స్ లిమిటెడ్ డిండి బ్రాంచ్‌లో తాకట్టులో ఉంచాడు. ముత్తుట్‌ఫైనాన్స్‌లో నగదు చెల్లించి బంగారాన్ని విడిపిస్తే రూ.లక్షకు రోజుకు రూ.3వేలు ఇస్తానని ఆంగోతు వెంకటేష్ నమ్మించాడు. తన వద్ద డబ్బులు ఉన్నప్పుడు బంగారం మీ వద్ద నుంచి విడిపించుకుంటానని నమ్మించి శ్రీరాములుతో చెప్పి వెంకటేష్ డబ్బులు చెల్లించిన తరువాత ఇవ్వకుండా ముత్తుట్ మినీఫైనాన్స్ డిండి బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి మోసం చేశాడు. మొత్తం రెండు కేసుల్లో రూ.6,67,350 మోసం చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. రమావత్ శ్రీరాములు ఫిర్యాదుమేరకు గత నెల 2న డిండి ముత్తుట్ మినీ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్‌గౌడ్, అంగోతు వెంకటేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి రూ.4,52,000 నగదుతో పాటు నకిలీ రశీదులు, రెండు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బంగారం, నగదు చెల్లించి విడిపించి ఇస్తే మీకు అధికశాతం కమీషన్ ఇస్తామని ప్రలోభాలకు గురిచేసే వారి మాటలు నమ్మవద్దన్నారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మవద్దన్నారు.

అనుమానాస్పద వ్యక్తులు డబ్బులు చెల్లించి బంగారం విడిపిస్తామంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డిండి సీఐ బీసన్న, ఎస్‌ఐ బాలకృష్ణ, దేవరకొండ సీఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'దసరా' ఉత్సవాల లక్కీడ్రా ఆఫర్

● బహుమతులుగా మద్యం, పొట్టేలు, పట్టు చీర, కోడి పుంజు

● నల్లగొండ జిల్లా తిప్పర్తి, నార్కట్‌పల్లి మండలాల్లో నిర్వహణ

తిప్పర్తి, నార్కట్‌పల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పండుగను పురస్కరించుకుని నల్లగొండ జిల్లా తిప్పర్తి, నార్కట్‌పల్లి మండలాల్లో లక్కీ డ్రా విజేతలకు నిర్వాహకులు ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటించారు. తిప్పర్తి మండల పరిధిలోని ఇండ్లూరు గ్రామానికి చెందిన ఏలియ రూ.150లకు బంపర్ లక్కీ డ్రా ఆఫర్‌ను పెట్టి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా కాటన్ బీర్లు, ఫుల్ బాటిల్ విస్కీ, కోడి పుంజు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఓ వ్యక్తి నగదు చెల్లించిన రశీదు సోషల్ మీడియాలో వైరల్ అయింది. గ్రామానికి చెందిన సుమారు 100మందికి పైగా లక్కీ డ్రాలో పాల్గొంటున్నారు. నార్కట్‌పల్లి మండలం చౌడంపల్లి గ్రామ యువసేన ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులే చందాలు వేసుకుని దుర్గామాత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చందాలు వసూలుచేసి మొహమాటపడేకన్నా లాటరీ విధానం పెట్టి నగదు సమకూర్చుకోవాలని ఆలోచించారు. ఒక్కో టికెట్ ధరను రూ.100గా నిర్ణయించి, పొట్టేలు, పట్టుచీర, మద్యం ఫుల్ బాటిల్, కోడి పుంజును బహుమతులుగా ఇవ్వనున్నట్లు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసింది. 200 టికెట్లకు 170మందికి పైగా కొనుగోలు చేశారని నిర్వాహకుడు దామెర ఉదయకుమార్ తెలిపారు. బుధవారం చౌడంపల్లి గ్రామంలో డ్రా తీసిన నిర్వాహకులు ప్రకటించినట్లుగానే నలుగురు విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎన్నికల సందర్భంగా 35 మంది బైండోవర్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 35 మందిని బైండోవర్ చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న పలువురిని అధికారుల ఎదుట బైండోవర్ చేశామన్నారు. దసరా, అక్టోబరు 2, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అన్ని ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేశామన్నారు. పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా క్రిమినల్ కేసులు, పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఎస్‌ఐ బండి మోహన్, బలరామిరెడ్డి వెంకటేశ్వర్లు, శ్రీనివాసు పాల్గొన్నారు.

గరిడేపల్లి : రాజకీయవర్గాల మధ్య ఎలాంటి గొడవలు జరిగినా, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారు ఎవరైనా కఠినచర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ఎస్‌ఐ చలికంటి నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఖుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులను తహసీల్దార్ బండ కవిత సమక్షంలో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానికసంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో ఎలాంటి రాజకీయ ఘర్షణలు, హింసాత్మక ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంఘించినా వారిపై చట్టపరమైన కఠినచర్యలు ఉంటాయన్నారు.

క్యాంప్‌లు నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

భువనగిరి గంజ్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : కాలపరిమితి ముగిసినా సదరం సర్టిఫికెట్ల రెన్యువల్ కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని అర్బన్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 8.17 లక్షలమందికి సదరం సర్టిఫికెట్లు ఉన్నాయని, వారిలో 4.90 లక్షల మందికి పింఛన్ వస్తుందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు యూడీఐడీ కార్డు చెల్లుబాటయ్యేలా ప్రభుత్వం అన్నిశాఖలకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో కొత్త లలిత, తిరుమల్, వేశాల గోపి, లక్ష్మీ, విటల్, సంతోష్‌కుమార్, రాజేంద్రప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

15 అడుగుల ప్లాస్టిక్ భూతం


ప్లాస్టిక్ కవర్లతో తయారు చేసిన ప్లాస్టిక్ భూతం

సూర్యాపేట(కలెక్టరేట్), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి పండుగ సందర్భంగా రావణాసుడిని దహనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అయితే మారిన కాలానుగుణంగా చెడు కూడా మారిందని, ప్రస్తుతం ప్రపంచానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ముప్పుగా మారిందని పర్యావరణ అభిమానులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు సూర్యాపేట గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు వినూత్నంగా ప్రయత్నించారు. బుధవారం జిల్లాకేంద్రమైన సూర్యాపేటలోని జమ్మిగడ్డలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఎదురుగా మునిసిపాలిటీ సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లతో 15 అడుగుల రావణాసురుడి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. రావణాసురుడి కంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భయంకరమైందని గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్‌కుమార్ అన్నారు. ఈ దసరా నుంచైనా వస్త్రసంచులు వాడాలన్నారు. కార్యక్రమంలో గ్రీన్‌క్లబ్ ట్రస్ట్‌సభ్యులు తోట కిరణ్‌కుమార్, దేవరశెట్టి నాగరాజు, నాగేశ్వర్‌రావు, రామచంద్రయ్య, మురళీమోహన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై కానిస్టేబుల్ కుమారుడి దాడి


గడియారం కూడలిలో ఆర్టీసీ డ్రైవర్ సిబ్బందితో వాగ్వాదపడుతున్న కానిస్టేబుల్ కుమారుడు

నల్లగొండ క్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు తమ కారును ఢీకొట్టిందని ఆరోపిస్తూ ఓ కానిస్టేబుల్ కుమారుడు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి దిగారు. బుధవారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సంఘటనతో అరగంట సేపు ట్రాఫిక్ నిలిచింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి నల్లగొండకు వస్తున్న ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌కు చేరుకుంది. అదే సమయంలో ముందుగా వెళ్తున్న కారుకు బస్సు ఢీకొట్టిందని అందులోని వ్యక్తులు బస్సును రోడ్డుపైనే నిలిపివేశారు. ఈ సందర్భంగా కారులో ఉన్న విజిలెన్స్ కానిస్టేబుల్ వెంకటయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు బస్‌డ్రైవర్ దాసరి మనోహర్‌తో గొడవకు దిగారు. డ్రైవర్ మనోహర్‌పై కానిస్టేబుల్ కుమారుడు సాయి దాడి చేశాడు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరిగింది. ఈ తతంగాన్ని వీడియో తీస్తున్న భవాని మాలధారుడితో కానిస్టేబుల్ కుటుంబసభ్యులు అభ్యంతకరంగా మాట్లాడటంతో స్వల్ప వివాదానికి దారితీసింది. ఈ సందర్భంగా పట్టణంలో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పండుగ హడావుడి భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోవటంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బస్సు డ్రైవర్ దాసరి మనోహర్, భవాని మాలధారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ ఎర్ర సైదులు తెలిపారు.

నేడు శమీపూజ

నల్లగొండ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా పట్టణంలోని తులసీనగర్ శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 2న సాయంత్రం 5.30 గంటలకు శమీపూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కళాశిక కుశలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా వీటీ కాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రామగిరి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం, షేర్ బంగ్లాలోని సంతోషిమాత దేవాలయం, పానగల్ పచ్చల సోమేశ్వరస్వామి దేవాలయంలో శమీ పూజకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.







CLASSIFIEDS

LAND REQUIRED

★ భూమి కావలెను 10 నుండి 50 ఎకరాల వరకు నీటి సౌకర్యం కలిగిన వ్యవసాయ భూమి లీజుకు కావలెను. సం॥ప్ర॥ 9440522536, 7013226716

AJW-243433

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

పట్నం నుంచి పల్లెకు పయనం

- జాతీయ రహదారులపై వాహనాల సందడి
- సుమారు 25 వేల వాహనాల రాకపోకలు

చౌటుప్పల్ టౌన్/ బీబీనగర్/ కేతేపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పండుగకు స్వగ్రామాల కు వెళ్లే ప్రజలతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారి మీదుగా వాహనాల న్నీ పట్నం నుంచి పల్లెలవైపు బారులు తీరాయి. గురువారం మధ్యాహ్నం వరకు వాహనాలు ఇదే మాదిరిగా వెళ్లే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని



కొర్లపహాడ్ శివారులో గల టోల్ ప్లాజా వద్ద వాహనాలు

బీబీనగర్ టోల్‌గేట్ వద్ద బారులుదీరిన వాహనాలు

అధికసంఖ్యలో రావడంతో నెమ్మదిగా కదిలాయి. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్‌ప్లాజా నిర్వాహకులు విజయవాడ వైపునకు వెళ్లే వాహనదారులు టోల్ చెల్లింపులకు ఏర్పాట్లు చేశారు. టోల్‌ప్లాజాలోని 12కౌంటర్లలో విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు 7, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద సం ఖ్యలో వస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది పర్యవేక్షించారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని ఎన్‌హెచ్-163 రహదారి (హైద్రాబాద్-భూపాపల్లి) గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ కొనసాగింది. సాధారణ రోజుల్లో 19 వేల వాహనాలు రాకపోకలు కొనసాగించగా, బుధవారం అదనంగా మరో నాలుగు వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు టోల్‌ప్లాజా సిబ్బం ది తెలిపారు. సాధారణ రోజుల్లో 19వేల నుంచి 21 వేల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండగా దసరా పండుగ సందర్భంగా 23వేల నుంచి 25 వేల వాహనాలు టోల్‌ప్లాజా గుండా రాకపోకలు కొనసాగించి ఉంటాయని బీబీనగర్ టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు. వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా వరంగల్ వైపు ఉన్న 6 టోల్ గేట్లకు అదనంగా 2 గేట్లను తెరిచి వాహనాలను పంపించారు.



కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజాలో వాహనాలు

వచ్చిన వరద వచ్చినట్లే...

- సాగర్ 26 గేట్ల ద్వారా కొనసాగుతోన్న నీటి విడుదల




నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా బుధవారం సాయంత్రానికి 584.60 అడుగులుగా (296.2810 టీఎంసీ లు) నమోదైంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా 6,870 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33, 576 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, 26 క్రస్ట్‌గేట్ల నుంచి 3,61,322 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.సాగర్ నుంచి మొత్తం 4,13,608 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుండగా ఎగువనుంచి 4,13,608 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

మూసీకి తగ్గిన ఇన్‌ఫ్లో

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో తగ్గింది. బుధవారం సాయంత్రానికి మరింత తగ్గి 4391.73 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు 2,3,8 నంబరు క్రస్ట్ గేట్ల ను రెండు అడుగుల మేర ఎత్తడం ద్వారా 3,860.58 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు మరో 478.08 క్యూసెక్కుల నీటి విడుదలతో ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లో సమానంగా మొత్తం 4362.79క్యూసెక్కుల నీటిని దిగు వ మూసీకి విడుదల చేస్తున్నారు. 645 అడుగులు (4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.40అడుగులు (4.04టీఎంసీలు)గా ఉంది.







నర్సరీల్లోని ప్రతీ మొక్క బతకాలి

- డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి



అల్వాల గ్రామంలో నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, తిరుమలగిరి(సాగర్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నర్సరీల్లో పెంచిన అన్ని మొక్కలు బతికే విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. పెద్దఅడిశర్లపల్లి, మండలంలోని బాలాజీనగర్, తిరుమలగిరి(సాగర్) మండలంలోని అల్వాల గ్రామ పంచాయతీ నర్సరీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ఏపీఎం మరియు సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శులను, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. తిరుమలగిరి(సాగర్) మండలంలో ఒక్కొక్కటి సుమారు రూ. 90వేల విలువ చేసే 20 పశువుల పాకలు మంజూరైనట్లు తెలిపారు. వాటిని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఐకేపీ సిబ్బందితో మాట్లాడుతూ నూతనంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించిన పురోగతిపై మండల ఏపీఎం రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో చంద్రమౌళి, ఏపీవోలు శ్రీనివాస్, శ్రీనయ్య, కార్యదర్శి సైదానాయక్, ఏపీఎం నాగలీల, ఈసీ దశరథరెడ్డి, టెక్నికల్, ఫీల్డ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలం జిల్లెపల్లిలో ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్‌ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, తండాలకు కృష్ణానీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపా రు. జిల్లెపల్లిలో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రా మాలు, తండాల ప్రజలకు సురక్షితమైన తాగు నీరు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమునామాధవరెడ్డి, మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.
























మంత్రి రాజన్న.. పేరిట జెండాలు

● కేఆర్‌జీఆర్ ఆర్మీ పేరుతో ఏర్పాటు

చండూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): 'మంత్రి రా జన్న...' పేరిట మునుగోడు నియోజకవర్గం చండూరులో ఏర్పాటుచేసిన జెండాలు స్థానికంగా చర్చనీ యాంశమయ్యాయి. మునుగోడు నియోజకవర్గం చం డూరులో విద్యుత్ స్తంభాలకు కేఆర్‌జీఆర్ ఆర్మీ పేరుతో ఆయన అభిమానులు జెండాలు ఏర్పాటు చేశారు. తనకంటే జూనియర్లకు మంత్రి పదవులు కట్టబెట్టారని, నియోజకవర్గ ప్రజల కోసం మరోసారి త్యాగానికైనా సిద్ధమని రాజగోపాల్‌రెడ్డి గతంలో ప్ర కటించారు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మంత్రి రాజన్న అంటూ జెండాలు ఏర్పాటు చేయడంతో స్థానికంగా చర్చనీయాశంగా మారింది. చండూరులోని స్తంభాలకు బుధవారం తెల్లవారుజామునే జెండాలు కనిపించగా అనుమతి లేకుండా ఏర్పాటు చేయడంతో సాయంత్రానికి మునిసిపల్ కమిషనర్ ఆదేశాలతో వాటిని సిబ్బంది తొలగించారు.



చండూరులో ఏర్పాటు చేసిన జెండాలు

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

చిట్యాల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉత్సవాలు, పండుగలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాల కనకదుర్గ ఆలయంలో అమ్మవారి ఉత్సవమూర్తులకు బుధవారం నిర్వహించిన రథోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అమ్మవారు మహిషాసురవర్ధనిగా భక్తులకు దర్శనమిచ్చారు. మేళతాళాలతో, కోలాట నృత్యాలతో నిర్వహించిన రథోత్సవం కన్నుల పండువగా పట్టణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ మారగోని అంజనేయులుగౌడ్, డైరెక్టర్లు వెంకటేశం, విమలకృష్ణమూర్తి, వరకాంతం నర్సిరెడ్డి, లింగస్వామి, సాయిలు పాల్గొన్నారు.



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

పౌరసరఫరాల సంస్థ డీఎంగా గోపి బాధ్యతల స్వీకరణ

నల్లగొండ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎంగా గోపి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లా పౌరసరఫరాల డీఎంగా పనిచేసిన హరీష్‌ను ప్రభుత్వం గత నెల 26న రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేసింది. అయితే డీఎంగా గోపి బాధ్యతలు తీసుకునే విషయంలో ఎన్నికల కోడ్ అడ్డంకి ఏర్పడటంతో హరీష్‌ను అధికారులు రిలీవ్ చేయలేదు. చివరికి హరీష్‌ను రిలీవ్ చేయడంతో డీఎంగా గోపి బాధ్యతలు తీసుకున్నారు.















ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.8
ANDHRAJYOTHY
నల్లగొండ
1
గురువారం 2 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	584.60 (296.2810)	4,13,908	4,13,908
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.40 (4.04)	4,391.73	4,362.79
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.749 (37.9987)	6,52,529	6,08,816


చికెన్ ధరలు | లైవ్ : రూ.135 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240





నల్లగొండ పట్టణంలో ఓ మద్యం దుకాణం ఎదుట కిక్కిరిసిన ప్రజలు

ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు



శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సందర్భంగా ప్రజలందరికీ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదలచేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారని అన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభ సూచకంగా భావించే పాలపిట్టలను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో దసరా పండుగను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

నేడు దసరా

- వేడుకలకు ముస్తాబైన జిల్లా
- అర్ధరాత్రి వరకు మాంసం, చికెన్ విక్రయాలు
- భారీగా మద్యం కొనుగోలు

నల్లగొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే దసరా ఉత్సవాలకు జిల్లా ముస్తాబైంది. గురువారం పల్లె, పట్టణం తేడా లేకుండా విజయదశమి వేడుకలు నిర్వహించనున్నారు. రాంలీలా ఉత్సవాలకు ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. చివరి రోజు కొనుగోళ్లతో దుకాణాలు, మార్కెట్లు, రహదారులు కిక్కిరిశాయి. పట్టణాల నుంచి బయల్దేరిన ప్రజలతో బస్టాండ్లు కిటకిటలాడాయి. సకాలంలో బస్సులు లేక ప్రయాణికులు పడిగాపులు కా శారు. అయితే గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో ముందు రోజే మద్యం, మాంసం, కొనుగోళ్ల కోసం వినియోగదారులు దుకాణాల ఎదుట బారులు తీరారు. మటన్ కిలో ధర రూ.800 నుంచి రూ.900కు పెంచి దుకాణదారులు విక్రయించారు. మటన్, చికెన్, విక్రయాలు అర్ధరాత్రి వరకు సాగాయి. అలాగే గాంధీ జయంతి 2న మద్యం, మాంసం దుకాణాలను బంద్ చేయాలని అధికారులు నోటీసులు జారీచేశారు. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఆలయాల వద్ద ఏర్పాట్లు చేశారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని భక్తులు మహిషాసుర మర్దిని అలంకారంలో పూజించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు

అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా అక్రమంగా డబ్బు, మద్యం, బహుమతులు వంటివి పంపిణీ కాకుండా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తీసుకెళ్తుంటే తక్షణమే వాటిని సీజ్ చేయాలని, సీజ్ చేసిన సామగ్రి మొత్తాన్ని వీడియోగ్రఫీ చేసి ప్రతిరోజు నివేదికలను పంపించాలన్నారు. పట్టుకున్న నగదు, మద్యం, తదితర సామగ్రిని సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలన్నారు. వైద్యం, వివాహం, ఇతర వేడుకల సందర్భంగా నగదు తీసుకెళ్లే వారి విషయంలో అన్ని విషయాలు ధ్రువపరుచుకున్న తరువాతే సీజ్ చేయాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ, ర్యాలీలు, వాహనాల అనుమతులు తప్పనిసరిగా చూడాలన్నారు. పోలింగ్ ముగిసే రెండు రోజుల ముందు మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. పోలింగ్‌స్టేషన్ల మార్కింగ్, మౌలిక సదుపాయాలు, పోలింగ్ రోజు, ముందు రోజు చేయాల్సిన పనులపై ఎంపీడీవోలకు అవగాహన ఉండాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో వెంకయ్య, ఇన్‌చార్జి డీఆర్వో వై.అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు శమీపూజ

నల్లగొండ కల్చరల్, అక్టోబరు 1 (ఆం ధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా పట్టణంలోని తులసీనగర్ శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 2న సాయంత్రం 5.30 గంటలకు శమీపూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కళాశిక కుశలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా వీటీ కాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రామగిరి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం, షేర్ బంగ్లాలోని సంతోషిమాత దేవాలయం, పానగల్ పచ్చల సోమేశ్వరస్వామి దే వాలయంలో శమీ పూజకు ఏర్పాట్లు చే సినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పట్నం నుంచి పల్లెకు పయనం

- **జాతీయ రహదారులపై వాహనాల సందడి**
- **సుమారు 25 వేల వాహనాల రాకపోకలు**

చౌటుప్పల్ టౌన్/ బీబీనగర్/ కేతేపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పండుగకు స్వగ్రామాల కు వెళ్లే ప్రజలతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారి మీదుగా వాహనాల న్నీ పట్నం నుంచి పల్లెలవైపు బారులు తీరాయి. గురువారం మధ్యా హ్నం వరకు వాహనాలు ఇదే మాదిరిగా వెళ్లే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ శివారులో గల టోల్ ప్లాజా వద్ద వాహనాలు అధికసంఖ్యలో రావడంతో నెమ్మదిగా కదిలాయి. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్‌ప్లాజా నిర్వాహకులు విజయవాడ వైపునకు వెళ్లే వాహనదారులు టోల్ చెల్లింపులకు ఏర్పాట్లు చేశారు. టోల్‌ప్లాజాలోని 12కౌంటర్లలో విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు 7, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద సం ఖ్యలో వస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది పర్యవేక్షించారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని ఎన్‌హెచ్-163 రహదారి (హైద్రాబాద్-భూపాపల్లి) గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ కొనసాగింది. సాధారణ రోజుల్లో 19 వేల వాహనాలు రాకపోకలు కొనసాగించగా, బుధవారం అదనంగా మరో నాలుగు వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు టోల్‌ప్లాజా సిబ్బం ది తెలిపారు. సాధారణ రోజుల్లో 19వేల నుంచి 21 వేల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండగా దసరా పండుగ సందర్భంగా 23వేల నుంచి 25 వేల వాహనాలు టోల్‌ప్లాజా గుండా రాకపోకలు కొనసాగించి ఉంటాయని బీబీనగర్ టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు. వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా వరంగల్ వైపు ఉన్న 6 టోల్ గేట్లకు అదనంగా 2 గేట్లను తెరిచి వాహనాలను పంపించారు.



బీబీనగర్ టోల్‌గేట్ వద్ద బారులుదీరిన వాహనాలు


కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజాలో వాహనాలు

వచ్చిన వరద వచ్చినట్లే...

- *సాగర్ 26 గేట్ల ద్వారా కొనసాగుతోన్న నీటి విడుదల*


నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా బుధవారం సాయంత్రానికి 584.60 అడుగులుగా (296.2810 టీఎంసీ లు) నమోదైంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా 6,870 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33, 576 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, 26 క్రస్ట్‌గేట్ల నుంచి 3,61,322 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.సాగర్ నుంచి మొత్తం 4,13,608 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుండగా ఎగువనుంచి 4,13,608 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

మూసీకి తగ్గిన ఇన్‌ఫ్లో

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో తగ్గింది. బుధవారం సాయంత్రానికి మరింత తగ్గి 4391.73 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు 2,3,8 నంబరు క్రస్ట్ గేట్ల ను రెండు అడుగుల మేర ఎత్తడం ద్వారా 3,860.58 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు మరో 478.08 క్యూసెక్కుల నీటి విడుదలతో ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లో సమానంగా మొత్తం 4362.79క్యూసెక్కుల నీటిని దిగు వ మూసీకి విడుదల చేస్తున్నారు. 645 అడుగులు (4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.40అడుగులు (4.04టీఎంసీలు)గా ఉంది.

నర్సరీల్లోని ప్రతీ మొక్క బతకాలి

- *డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి*


అల్వాల గ్రామంలో నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, తిరుమలగిరి(సాగర్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నర్సరీల్లో పెంచిన అన్ని మొక్కలు బతికే విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. పెద్దఅడిశర్లపల్లి, మండలంలోని బాలాజీనగర్, తిరుమలగిరి(సాగర్) మండలంలోని అల్వాల గ్రామ పంచాయతీ నర్సరీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ఏపీఎం మరియు సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శులను, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. తిరుమలగిరి(సాగర్) మండలంలో ఒక్కొక్కటి సుమారు రూ. 90వేల విలువ చేసే 20 పశువుల పాకలు మంజూరైనట్లు తెలిపారు. వాటిని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఐకేపీ సిబ్బందితో మాట్లాడుతూ నూతనంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించిన పురోగతిపై మండల ఏపీఎం రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో చంద్రమౌళి, ఏపీవోలు శ్రీనివాస్, శ్రీనయ్య, కార్యదర్శి సైదానాయక్, ఏపీఎం నాగలీల, ఈసీ దశరధరెడ్డి, టెక్నికల్, ఫీల్డ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలం జిల్లెపల్లిలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, తండాలకు కృష్ణానీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపా రు. జిల్లెపల్లిలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రా మాలు, తండాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమునామాధవరెడ్డి, మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



తుల్జా భవానీ ఆలయంలో
వైభవంగా దసరా ఉత్సవాలు

దేవరకొండ/నేరేడుగొమ్ము, అక్టోబరు 1(ఆంధ్రజ్యో తి): నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్‌లో తు ల్జాభవానీ అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. సంప్రదాయపద్ధ తిలో గిరిజనులు 9 రోజులు ఉపవాస దీక్షలు విరమించి పూజలు చేశారు. కోరిన కోర్కెలు నెరవేర్చే దై వంగా పెద్దమునిగల్ తుల్జాభవాని అమ్మవారికి పేరుంది. భక్తులు నది స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, వివిధ పార్టీ నాయకులు నేనావత్ కిషన్‌నాయక్, వడ్త్య రమేష్ నాయక్, కేతావత్ బీల్యానాయక్, వడ్త్య దేవేందర్‌నాయక్, బిక్కునాయక్, ఆలంపల్లి నర్సింహ, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, పాపనాయక్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేర్వేరుగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మహిషాసురమర్ధినిగా అమ్మవారు

వేములపల్లి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు భక్తులకు మహిషాసురమర్ధిని దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

















